ప్రతిష్టాత్మకమైన టీఎన్జీఓస్ ఆత్మ గౌరవాన్ని టీజీఓ సంఘ నాయకుడి కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన కేంద్ర నాయకత్వం.. 8 నెలలుగా యూనియన్ కార్యాలయం పై దాడి చేసి తాళాలు వేసిన నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న కేంద్ర నాయకత్వం. ఎవరైతే సంఘ కార్యాలయం పై దాడికి పాల్పడ్డారో, ఎవరికైతే కనీసం జిల్లా లో సంఘ ప్రాథమిక సభ్యత్వం లేదో వారికీ అడ్‌హాక్ కమిటీ పేరుతో దొంగచాటుగా ఖమ్మం యూనియన్ తాళాలు అప్పచెప్పటం ఏ సంఘం బైలాలో ఉంది ? ఎలెక్టెడ్ జిల్లా బాడీని పదవీ కాలం పూర్తి అవ్వక ముందే రద్దుచేసే అధికారం కేంద్ర సంఘం నికి ఉందా ? ప్రస్తుత కార్యవర్గం ఆధ్వర్యంలోనే కొత్త కార్యవర్గం ఎన్నిక జరపాలనే బైలా తెలియదా ? అసలు వారికీ సంఘం బైలా తెలుసా? రాష్ట్ర నాయకత్వ ప్రతిష్టను బజారున పడేసిన నాయకత్వ తీరును టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ తీవ్రంగా తప్పుపట్టారు.

# టీఎన్జీఓస్ కేంద్ర సంఘం తీరు

# సిగ్గు చేటు

## అడహక్ కమిటీని రద్దు చేయాలి...టీఎన్జీఓస్ నేత అఫ్జల్ హసన్ ధ్వజం



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎన్నోకష్టనష్టాలకు ఓర్చి నిర్మించుకున్న దేవాలయం లాంటి యూనియన్ కార్యాలయంపై దాడులు చేసి తాళాలు వేసిన వారి చేతిలో దొంగతనంగా సంఘాన్ని అప్పగించటం అంటే చీమలు పెట్టిన పుట్టల్లో పాములు దూరినట్టుగా... ఉద్యమాల ఉగ్గుపాలతో రూపుదిద్దుకుని, వీరోచిత తెలంగాణ పోరాట స్పూర్తిని దేశం నలుదిశలా చాటి, ఉద్యోగుల హక్కుల గళమైన టీఎన్జీఓస్ ఉద్యమ ప్రస్థానాన్ని, యూనియన్ ఆత్మ గౌరవాన్ని ఈ రోజు నవ్వుల పాలు చేసిన కేంద్ర సంఘం ...ఒక చారిత్రక నేపథ్యం ఉన్న యూనియన్ భవనంలోకి దొంగల్లా చొరబడటం ఎంత వరకు సమం జసమని టీఎన్జీఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా కార్యాలయాన్ని పోలీసుల అండతో తాళాలు తీయించి ప్రెస్ మీట్‌కు పోలీసుల సహకారం తీసుకోవడాన్ని ఏమనాలి. జిల్లా మంత్రుల పేరు వాడుకోవడంతో పాటు వారి పేరును బద్నాం చేస్తూ మంత్రులను ఉద్యోగులకు దూరం చేస్తున్న చర్యలు దారుణమైన ఘటనగా వారు అభివర్ణిస్తున్నారు... టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ఆత్మ గౌరవాన్ని టీజీఓ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టి యూనియన్ పరువు ప్రతిష్టలను గాలికొదిలిన రాష్ట్ర నాయకత్వం తీరును యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది...ఒక పక్క యూనియన్ బైలా ప్రకారం 2024 డిసెంబర్ 26వరకూ పాత యూనియన్‌కే చట్ట బద్దంగా బాధ్యతలు ఉన్నా అధికార మదంతో, కొందరు నాయకుల అండదండలు చూసుకుని ఇలా అఫ్జల్ హసన్ ను బలి చేయాలన్న ఏకైక ఎజెండాతో ఖమ్మం జిల్లా యూనియన్‌పై అన్ని విధాలుగా దాడులు చేయడం ముమ్మాటికీ దురహంకామరేనని చెప్పక తప్పదు. నిజంగా కేంద్ర సంఘం బైలా నిబంధనల ప్రకారం కమిటి వేస్తే ప్రొసిడింగ్ ఇచ్చే ధైర్యం లేని కేంద్ర నాయకత్వం తమ చర్యలకు సిగ్గు పడాలి.ప్రెస్ మీట్‌లో తళు క్కుమని అలా చూపించి ఇలా మడిచి జేబులో పెట్టుకుని విలేకరులు సర్క్యులర్ చూపించాలని ఎంత అడిగినా ఆ సర్క్యులర్‌ను బహిర్గత పరచక పోవడాన్ని బట్టి కేంద్ర సంఘం నుండి దొంగలా వచ్చినట్టు చెప్పుతున్న సత్యనారాయణ గౌడ్ తీరును ఏమనాలి. అది నిజమైన సర్కులర్ అయితే మీడియాకు సమాచారం ఇచ్చే సమయంలో తప్పకుండా వారికి ఒక కాపీ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇవ్వలేదంటే ఇప్పుడు అడహక్ కమిటీ పేరుతో వైరల్ అవుతున్న ఆ లేఖను ఏ మనాలి. ఆ కమిటి కి చట్ట బద్ధత ఎలా ఉంటది ? ఇది ఎవరు సృష్టించిన కాపీ...? తేలాల్సి ఉంది. వాస్తవానికి బైలా ప్రకారం జిల్లా కార్య వర్గం నిర్ణయమే ఫైనల్ గత వారం రోజుల కిందట జరిగిన అత్యవసర కార్యవర్గ సమావేశం అఫ్జల్ నాయకత్వానికి ఏకగ్రీవ మద్దత్తు తెలిపిన విషయం జిల్లా ఉద్యోగులందరికీ విదితమే.. నిజంగా కేంద్ర సంఘం అడ్ హాక్ కమిటీ వేయాలంటే కనీసం కేంద్ర కార్యవర్గ సమావేశంలో అనుమతి తీసుకోవాలి ఆ ధైర్యం దొడ్డి దారిలో వచ్చిన ప్రస్తుత నాయకత్వానికి ఉందా ? మీకు దమ్ము ఉంటే రేపు ఖమ్మం జిల్లా ఎన్నిక పెట్టినా ప్రస్తుత జిల్లా కార్యవర్గం సిద్ధం ఎన్నిక పెట్టటానికి భయమెందుకని అఫ్జల్ హసన్ ప్రశ్నించారు.